
# బిగి వీడిన బంధం




డా॥ అయ్యగారి సీతారామ్

కౌసల్యా సుప్రజారామా.... ! అన్న రింగ్‌టోన్‌కి గబుక్కున లేచింది అన్నపూర్ణమ్మ. తడుముకుంటూ కళ్ళద్దాలు తీసుకొని గబగబా పడకగది నుండి హాల్‌లోని ఫోన్ దగ్గరికి వచ్చింది. అమెరికాలో నున్న కూతురు సాధారణంగా అయిదుగంటలకి పొద్దున్నే చేస్తుంది. సెల్ మోగినా అలారం అనుకొని బద్ధకించింది. అలా అవుతుందనే తండ్రి వద్దన్నా హారిక రింగ్‌టోన్ పెట్టించింది హాల్‌లోని ల్యాండ్‌లైన్‌కి.

హారిక రోజూ తల్లితో మాట్లాడేకే ...చర్య మొదలెడ్తుంది. ఎక్కువగా తనేం ...సిందీ, వంటల గురించి, వాతావరణం ...ంచి, బంధువుల గురించి మాట్లాడు ...ంది. కనీసం నాలుగు నిముషాలు ...ట్లాడుతుంది. హారిక తండ్రి హనుమంత ...వు మాట్లాడాలంటే తెల్లారవలసిందే. శీతాకాలం అస్సలు లేవడు. రెండు నెలల క్రితం హార్ట్ ఎటాక్ వచ్చిన దగ్గరనుండీ అన్నపూర్ణమ్మ అస్సలు నిద్ర లేపడం మానేసింది.

హారికతో మాట్లాడి ఫోన్ పెట్టేసి కింద గేటు దగ్గర ఉన్న నందివర్ధనం పూలు కోద్దామని పూలసజ్జ పట్టుకొని వచ్చింది. ఆ పూలసజ్జ ఎంతో అందంగా ఉంది. కలవ పూలతో అల్లిన బుట్టలా ఉంది. చీకటిలో మెరుస్తుంది. కలువలాగే సుతిమెత్తని

స్పర్శనిస్తుంది. చూసిన ప్రతి ఒక్కరికీ దాన్ని ఒక్కసారైనా తాకాలని పిస్తుంది. "పూలసజ్జ చూస్తే - మీరెంత డబ్బున్నవాళ్ళో తెలుస్తుంది వదినా" అన్న ఆడబిడ్డ మాటలు గుర్తొచ్చాయి. ఇది హారిక ప్రేమకి గుర్తు. ప్రతిరోజు పూలుకోసి పూజ చేసినా ఏదో స్టీలు పళ్ళెం కడుక్కొని కోసుకోవడమే. అది గమనించి ఎన్నోచోట్ల తిరిగి ఇంత చక్కని పూలసజ్జ పెళ్ళిరోజుకి బహుమానంగా పంపింది.

అలా హారిక ఆలోచనలతోనే పూజ, పని పూర్తి చేసింది. హనుమంతరావు లేచి స్నానం చేసి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని పేపర్ పట్టుకొన్నాడు.

"హారిక ఫోన్ చేసింది..." అన్నపూర్ణమ్మ చెప్పింది.

"ఆ. ఎలా వుందట.?"

"బాగానే వుంది, పాపం, నాలిక గోనెపట్టా అయిపోయిందేమో ! మజ్జిగ పులుసు ఎలా చెయ్యడమని అడిగింది. నేను ఇక్కడ నాలుగు ఇడ్లీలు పెట్టి ఖాళీగా కూర్చోవడం. అది అక్కడ తిండికి ముఖం వాచిపోవడం. ఈ దేశంలోనే వుంటే నేను హాయిగా దాని దగ్గరే వుండి వండి పెట్టేదాన్ని" అంది విచారంగా.

"తర్వాత విచారిద్దువు గానీ ముందు టిఫిన్ పెట్టు" అన్నాడు హనుమంతరావు.

అప్పుడే కాలింగ్‌బెల్ మోగింది. అన్నపూర్ణమ్మ తలుపు తీసింది.

"మీరా, రండి" అంటూ ఆదరంగా.

"రవణయ్య మాస్టారండీ"... అంది.

"రారా అబ్బో ఏవిటీ, ఇలా దయచేసారు?"

"నిన్నుచూద్దామనే. ఎలా వుంది ఆరోగ్యం? వొంట్లో బాగులేదని తెలిసిందగ్గర్నుండి వద్దామనుకుంటే ఇప్పటికి అయ్యింది"

"ఇప్పుడు గుండ్రాయిలా వున్నాను." అన్నాడు నవ్వుతూ.

అన్నపూర్ణమ్మ ఆ నిముషంలోనే కాఫీ చేతిలో పెట్టింది.

"అప్పుడే ఇచ్చేసావమ్మా...."

"ఆవిడకి ఎవరైనా వస్తే చాలు...."

"మనుషులు కావాలని వుండదా ! ఎవరొస్తారు ? పనులు మానుకొని. నిజంగా ఈ అపార్ట్‌మెంట్‌లో విసిగెత్తి పోతుంది. ఏది తొమ్మిది దాకా నాకూ చిన్నా చితకా పనుంటుంది. ఆ తర్వాత శ్మశాననిశ్శబ్దమే. ఒక్క కాకి మాత్రం ఎప్పుడైనా కావ్ మంటుంది అంతే. మళ్లీ 5 గంటలు దాటాక

## చినుకులు -ఏవిఎమ్




ఓనరంకుల్ !.... నా పెళ్ళికి వచ్చే కట్నంతో మీ బాకీ తీరుస్తారంట ! అమ్మా నాన్నా లనుకుంటున్నారు

పనిమనుషులు వచ్చేదాకా గిన్నెల శబ్దం కూడా వుండదు. ఈయన రిటైరయ్యారని పేరే గాని రాత్రి తొమ్మిదిదాకా - ఆ జిరాక్స్ షాప్‌ని వదిలిరారు."

అప్పుడే ఫోన్ రింగయింది. గబుక్కున వెళ్ళి "హారికే... మీకే..."

తర్వాత మాట్లాడతా... అని అనేలోపే చేతిలో పెట్టింది. ముక్తసరిగా మాట్లాడాడు.

"దానికి ఎంతో బెంగ, ప్రేమ. ఈయనకి డబ్బు తప్ప ఏవీ అక్కర్లేదు. నాలుగు లక్షలు పంపింది కారు కొనుక్కోమని... ఈయన వడ్డీకిచ్చేసారు. ఆ షాప్‌కి వెళ్లొద్దంటే వినరు."

"ఊరకనే కూర్చోమంటావా? ఏం చెయ్యాలి? ఏంటొస్తుంది. బుద్ధిలేని మాటలు...." గట్టిగా అన్నాడు.

"వెళ్ళు టిఫిన్ పెట్టు"

ఇడ్లీ, మినపరొట్టె తెచ్చి రెండు ప్లేట్లలో పెట్టింది.

"నాకయితే రోగం... వాడికేం లేదు. శుభ్రంగా పెట్టు. తినరా. కారప్పొడి బాగుంది."

"నేను మాత్రం చిన్నవాడ్నా. ఈ ఏడాది రిటైరయిపోతున్నా. ఏడాదయి మనూర్లోనే మకాం పెట్టేసా" అన్నాడు రవణయ్య.

"మీ ఇద్దరిదీ ఒకేవూరు. పక్క పక్క ఇళ్లు. ఒకేచోట చదువుకొన్నారు కదా ! ఈయనకి చిన్నప్పటి నుండీ డబ్బు తాపత్రయమేనా" అంది అన్నపూర్ణమ్మ.

"బాగుందమ్మా. డబ్బుంది కాబట్టే హారికని ఇంజనీరింగ్ డబ్బులు కట్టి చదివించాడు. అమెరికా పంపగలిగాడు. నాకు లేవు కాబట్టి మా హైతేషిని బి.ఎస్.సి. చదివించాను."

"ఎం.ఎస్.సి. అయింది ఉద్యోగం వచ్చింది. ఆ పిల్లకి లోటేంటి. మీ అబ్బాయి సంహిత్‌కి కూడా ఉద్యోగం వచ్చిందిగా."

"ఆ, హైద్రాబాదులో ఉన్నాడు. ఇప్పుడు ఉద్యోగాలు వస్తున్నాయి. ఈ తరం వారు అదృష్టవంతులు మా హితకే పెళ్ళి సంబంధాలు చూస్తున్నాం."

"తండ్రి అంటే అలా ఉండాలి. ఈయన సంబంధాలు చూడరు. వచ్చిన వాటిని తిరగ్గొడుతున్నారు. నాకు ఎంత బెంగగా ఉందో ! దాంతో సరిగా మాట్లాడమే లేదు. కారు కొనలేదని అదే కారుకొని స్నేహితుడి ద్వారా పంపింది. దాన్ని తీసుకువెళ్ళి కంపెనీకి అద్దెకి ఇచ్చేసారు. చెప్పుకొంటే సిగ్గుచేటు. అందుకే అన్నీ అబద్ధాలే. అన్నవరం వెళ్ళాం, అరసవిల్లి వెళ్ళాం. అని అబద్దాలు చెప్పమంటారు. కూతురితో అబద్ధాలు, సిగ్గుతో ఛస్తున్నా" అంది అన్నపూర్ణమ్మ.

అన్నీ ఉన్నా చింతలేనా ? అనుకొంటూ రవణయ్య - హనుమంతరావు ముఖంలోకి చూసాడు అతని ముఖంలోనూ శాంతి లేదు.

"ఎవరికి చెప్పుకోవాలో తెలియక మీకు చెబుతున్నా, కనీసం పిల్లకి సంబంధాలు చూడమని చెప్పండి, ఏదీ నా మాట వినరు" అంది.

దాంతో హనుమంతరావు "చూడను," అన్నాడు కాస్త ఆవేశంగా.

"అదేం మాటలురా"

"ఏం చేయను, అది ఎప్పుడో ఏడాది క్రితం పెళ్ళి చేసుకుంది. తనే స్వయంగా వచ్చి అమ్మకి చెప్పిందిట. బెంగపడుతుందని చెప్పొద్దంది."

"పెళ్ళా ! నేనే పరాయిదాన్నా !"

"నాకూ చెప్పలేదు. ఎవరి ద్వారానో తెలిసి అడిగా."

"ఎవరతను ! మజ్జిగపులుసు ఎలా ? కూరకారం చెయ్యడం ఎలా అంటుంటే. అప్పుడు అన్పించింది ఇంత శ్రద్ధగా ఎవరికి చేస్తోందా అని?.... పరాయివాళ్ళ గురించి అడిగినట్లు అడుగుతున్న తన పరిస్థితికి తనే చిన్నబుచ్చుకొంది. కళ్ళమ్మట

నీళ్ళు వద్దన్నా వచ్చేయి.

"పెళ్ళి చేసుకొని హాయిగా ఉంది. ఏడవడం దేనికి" అన్నాడు హనుమంతరావు.

"ఒక్కమాట, ఒక్కమాట చెబితే ఏం."

"వద్దంటారేమోనని."

"వద్దంటే పోట్లాడి చేసుకోవాలి గానీ ఎన్ని అబద్ధాలు, ప్రతిరోజూ రహస్యంగా మాట్లాడిందా? మనసు లేదా ?"

"ఇప్పటి తరం లక్షణం. జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నాం అనుకొంటారు" అన్నాడు రవణయ్య.

"లోన్లీగా అన్పించింది డాడీ. ఇంకా రెండేళ్ళు ఆగితే గానీ రాలేను. మీకా వీసా లేదు. అందుకనే చెప్పలేదు. అమ్మ హర్ట్ అవుతుంది. నేను వచ్చాక చెప్తాను" అన్న కూతురి మాటలు గుర్తు తెచ్చుకొని హనుమంతరావు, "లైఫ్ స్కిల్స్ నేర్చుకున్నారు."

"అది స్కిల్, ఎవరు నేర్పారు?" ఏదో తెలియని ఉక్రోషం, బాధ, దుఃఖం. ఉప్పెనలా వస్తోంది.

"దీనికి కాలక్షేపం పోయిందని బాధ, పట్టుచీరలు, రవ్వల నక్లెస్‌లు చూపించుకొందుకి కాకపోతే పెళ్ళిళ్ళ సరదా ఏంటి?" హనుమంతరావు అన్నాడు.

అలా మాట్లాడడం, నచ్చలేదు రవణయ్యకి.

"ఊరుకో."

"ఊరుకోక ఏం చేస్తాం? ఏడ్చింది చాలు గానీ లేచి టిఫిన్ తిను. మేం బయటకి వెళ్తాం..." అన్నాడు.

✿ ✿ ✿

రమణయ్యకి ఫోన్ చేసి పిలిపించింది అన్నపూర్ణమ్మ.

హడావుడిగా వచ్చిన రవణయ్యని కూర్చోబెట్టి, కుశల ప్రశ్నలు వేసి కాఫీ ఇచ్చి నెమ్మదిగా చెప్పింది ఇలా.

"పల్లెల్లో మా ఇల్లుబాగు చేయించండి. వచ్చేస్తాం."

"వాడు వొప్పుకొన్నాడా?"

"నేనిక్కడ ఉండలేను. నిశ్శబ్దం భరింపలేను. ఎవరో లక్షరూపాయలు అప్పు ఎగ్గొట్టి బొంబాయి పోయాడుట. దాంతో చిందులు తొక్కుతున్నారు. నేను పడలేను. మళ్ళీ హార్ట్ ఎటాక్ వచ్చిందంటే కష్టం. మా అమ్మాయి కూడా అమెరికాలో స్థిరపడినట్టే."

"మీరు ఉండగలరా ? మెడికల్...."

"ఏం. ఫరవాలేదు. డాక్టర్ మీద ఆధారపడి బతికే కన్నా అక్కడ ప్రశాంతంగా ఉంటే ఆరోగ్యం అదే బాగుంటుంది. నెలకోసారి వచ్చి డాక్టర్‌కి చూపించుకోవచ్చు. టాక్సీలో గంటన్నరలో వచ్చేయవచ్చు."

"వాడితో మరోసారి మాట్లాడి...."

"ఆయన రాకపోయినా నేను వచ్చేస్తాను. ఇల్లు బాగు చేయించండి. ఈ సాయం చెయ్యండి. బెడ్‌రూమ్‌కి అటాచ్‌డ్ బాత్‌రూమ్ అవీ... మీ మేనల్లుడు సివిల్ కాంట్రాక్టర్స్ చేస్తున్నాడు కదా !"

"వాడ్ని పంపిస్తాను... అన్నీ చెప్పు."

అప్పటికి స్థిమితపడి "రాములవారి గుడి బావుందా ? మావిడి చెట్టు కాయలు కాస్తుందా? వేపచెట్టుకూడా వేసాం. ఉగాదికి పనికి వస్తుందని చెరువులో నీళ్ళున్నాయా?..." ప్రశ్నల వర్షం కురిపిస్తోంది చాలా ఆనందంగా.

ఆ వూరుని తలచుకొని ఆనందపడుతున్న ఆమెని చూస్తే ముచ్చటేసింది.

నవ్వుతూ "బానే వుంది. మావిడి కాయలు పిల్లలు కోసుకుంటారు. పూజారిగారు తన సొంత చెట్టు అన్నట్టు తిడుతుంటారు. వాళ్ళేం పట్టించుకోరు. పైగా వాళ్ల ఇంటి పెరటి ద్వారం నుండే ఉప్పుకారం సంపాదిస్తారు. చెరువులో కూడా ఏదో పథకం క్రింద బురద తోడించారు గత నెలలోనే ఇప్పుడు నీరు బాగుంది" అంటూ వాచీ చూసి గబుక్కున లేచాడు వెళ్ళిపోవడానికి సిద్ధపడుతూ.

✿ ✿ ✿

పల్లెకి వచ్చిన అన్నపూర్ణకి హాయిగా అన్పించింది. అపార్ట్‌మెంట్‌లో చీకటిగా ఉండేది. ఇక్కడ గాలీ, వెల్తురూ బాగా ఉన్నాయి. రవణయ్య అతని కూతురు పెరడు కూడా బాగు చేయించి మొక్కలు వేసారు. పొద్దున్నే లేచి రాములవారి గుడికి వెళ్లడం ప్రశాంతంగా ఉంది. కూతురు హారికతో మామూలుగా మాట్లాడగలుగుతోంది. రవణయ్య కుటుంబం అంతా అస్తమానం వస్తుంటారు. సందడిగా అన్పించింది. హనుమంతరావు కూడా రాములవారి గుడికి సాయంత్రం వెళ్లి కాలక్షేపం చేస్తున్నాడు. వూరి పెద్దలంతా వస్తారు. హనుమంతరావు ఇక్కడా ఇంటి దగ్గర గడిపేది తక్కువయినా భోజనం ఇంట్లో చేయడం మధ్య మధ్యలో రావడం అన్నపూర్ణమ్మకి ఆనందంగానే ఉంది.

మార్చి నెలంతా రవణయ్య హైద్రాబాదులోనే ఉన్నాడు. కొడుకు కొనుక్కొన్న అపార్ట్‌మెంట్‌కి ఉడ్‌వర్క్ చేయించడానికి ఉండిపోయాడు. నెల రోజులు తర్వాత బస్ దిగి ఊర్లోకి అడుగుపెట్టిన రవణయ్యకి రాములవారి గుడి దగ్గర సందడిగా కన్పించింది. ఏవిటబ్బా, శ్రీరామనవమి కూడా కాదు అనుకుంటూ చేతిలో బ్యాగ్‌తోనే అటుపక్క వెళ్ళాడు. క్యూకి చేంతాడు కట్టారు మండపం దగ్గరా సందడే. అక్కడా క్యూ, ఇదేమిటని అడిగాడు. అక్కడ ఒక కార్డు ఇస్తారు. దానిమీద 11సార్లు రామనామం రాసి హుండీలో వేస్తే కోరిన కోర్కె తీరుతుంది.

బట్టతో తయారుచేసిన హుండీ నాలుగు వైపులా తాడులు కట్టి వేలాడుతోంది. చాలా పెద్దది. సగం నిండి వుంది. అక్కడ ఒక కుర్రాడు క్యూ క్రమ



2-6-2008న విజయవాడలోని శ్రీ చంద్రరాజేశ్వరరావు లైబ్రరీలో జరిగిన 'ఎక్స్‌రే' సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖ కవులతో ప్రతినెలా నిర్వహిస్తున్న "నా కవిత్వంలో నేను" కార్యక్రమంలో పాల్గొని తన గుండె చప్పుళ్ళు విన్పించిన ప్రముఖ కవి, ఆంధ్రప్రభ జర్నలిస్టు 'వసీరా'ను సన్మానిస్తున్న కవి, రచయిత ఎమ్. శ్యామ్‌సుందర్, ఎక్స్‌రే అధ్యక్షులు కొల్లూరి. చిత్రంలో ఎక్స్‌రే ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయరాజు, కవి కె. ఆంజనేయ కుమార్ వున్నారు.

ఐక్యీకరణ కోసం ఉన్నాడు. రవణయ్య అనివార్యంగా క్యూలోకి తొయ్యబడ్డాడు. హుండీ దగ్గరవుతుండగా ఒక కార్డు, పెన్సిల్ చేతిలో పెట్టారు. 11 నామాలు రాసాడు. హుండీలో వెయ్యబోతుంటే కుర్రాడు ఆపి "11 రూపాయలు కూడా వెయ్యాలి సార్. ఇవన్నీ భద్రాచలం తీసుకువెళ్తారు. మీరు 11 సార్లే రాసినా మొత్తం అన్నీ కలుపుతాం కాబట్టి కోటి రాసిన ఫలం....." ఆ కుర్రాడు అలా చెప్తుంటే అవాక్కయి పోయాడు రవణయ్యకి అక్కడ నుండి ఎప్పుడు ఎప్పుడు బయట పడదామా అన్పించింది. నెలరోజులలో ఇంతమార్పు ఎవరు చేసారు? ఈ ఆలోచన ఎవరిది?... మనసంతా ఉక్కిరి బిక్కిరి.

ఎలాగో గుడి వెనక్కి వెళ్ళాడు ఊపిరి పీల్చు కొన్నాడు. అలవాటు ప్రకారం మావిడి చెట్టు దగ్గర కూర్చుందాం అనుకొనే సరికి అక్కడ దిగులుగా పూల బుట్టతో అన్నపూర్ణమ్మ. "అదేంటి దర్శనం అవలేదా?"

"కిక్కిరిసిన జనం తగ్గేక వెళదామని...."

"ఆలస్యం అవదూ..."

"అప్పుడే హడావుడిగా హనుమంతరావు.."

"ఇంకా ఉన్నావా" అన్నాడు.

"ఆ" కొద్దిగా కోపంగా

"నిన్నెవరు అడ్డేరు? నాపేరు చెప్పకపోయావ్"

"అవసరం లేదు"

"సరే నీ గోలకేంటి గానీ ఊరకనే కూర్చో మంటుంది. హనుమంతరావు వచ్చాక గుడికే కళ వచ్చిందని అంతా మెచ్చుకుంటుంటే చూడలేదు" అని విసుగ్గా.

"రవణయ్య, నేను నీ గురించే వచ్చాను మీడియా వాళ్ళు వచ్చారు. కొత్త గుడి గురించీ నాలుగు మంచి మాటలు చెప్పు, నువ్వయితే బాగా చెప్తావు. ఎంతైనా మాస్టరివి కదా? అన్నట్టు 1000 సం॥ల నుండి గుడి వుందని చెప్పాను...."

"అదేంటిరా మన తాతల కాలందే కదా"

"ఊరుకో చాదస్తం..."

"నేను రాలేను బస్ దిగి ఇప్పుడే వచ్చా గొంతు బాగులేదు" అని ఖచ్చితంగా చెప్పాడు రవణయ్య.

"ఎవ్వరికి హుషారు లేదు" గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

✿ ✿ ✿

హనుమంతరావు రాములవారి గుడిలోనే రాత్రి ఉన్నాడు. మనసంతా చికాకయిపోయింది. రవణయ్యని పిలిచి విషయం చెప్పాడు. అనాధ బాలుడ్ని తెచ్చి ఇంట్లో పెట్టింది. పెంచుకొంటానం టుంది. వారం రోజులు హనుమంతరావుకి తెలియ లేదు. తర్వాత తెలిసింది. ఎన్ని రకాలుగానో ఆ ప్రయత్నం మానిపిద్దామనుకున్నాడు. హెచ్.ఐ.వి. ఉందేమో అని అనుమానించాడు. పరీక్ష చేయించి లేదని నిర్ధారించింది అన్నపూర్ణమ్మ. అతనికి నిజంగా ఎయిడ్స్ ఉన్నా నా పసుపు కుంకాల భూమి అమ్మి మందు ఇప్పిస్తానంది. తన మాట వినలేదని బాధ, మరోపక్క బాదర బందీ, ఖర్చు అని హనుమంతరావు ఆమె చేత పెంపకం మాన్పిద్దామని ప్రయత్నించాడు. కూతురు చేత చెప్పించాడు. ఆఖరి అస్త్రంగా రవణయ్యని పంపాడు.

ఇంట్లోకి అడుగుపెడుతూ రవణయ్య వీళ్ళకి అన్నీ ఉన్నా ఏదో అశాంతే. కూతురి పెళ్ళి బెంగలేదు. ఉద్యోగం బెంగలేదు. డబ్బు బెంగ అసలు లేదు. ఆరోగ్యంగానే ఉన్నారు. కొందరి జీవితాలింతే అను కొన్నాడు.

ఇంట్లో దృశ్యం ముచ్చటగా ఉంది. డైనింగ్ టేబుల్ దగ్గర 10 ఏళ్ల కుర్రాడు. ఎర్రగా కలిపిన ఆవకాయ అన్నం తృప్తిగా తింటున్నాడు. అన్నపూర్ణమ్మ "వెన్నముద్ద నంచుకో, ముద్ద ముద్దకి నంచుకోవాలి వేడి చేస్తుంది" అంటూ ఆప్యాయంగా ప్లేటులో వెన్న ముద్ద చేతిలో పెడుతోంది.

రాముల వారి గుడి దగ్గక అడుక్కొనే రాముడికీ వీడికి పోలికే లేదు. "వాడే నా వీడు" అని ఆశ్చర్యపోయాడు. మంచి సంరక్షణ ఉన్న మొక్కలా జీవంతో ఆహ్లాదంగా కనిపిస్తున్నాడు.

అప్పుడే ఫోను మోగడంతో వెనక్కి తిరిగి అన్నపూర్ణమ్మ రవణయ్యని చూసి

"రండి..." అంది నవ్వుతూ.

"ఫోను చూడండి."

దీర్ఘంగా చూసి "ఊ" అని ఫోను తీసింది.

"చెప్పు... " పొడిగా అంది.

"నాన్న మాట వినాలి ఏం?నువ్వు విన్నావా? మీరు మీ ఇష్ట ప్రకారం వుంటారు. నాన్న... ఎప్పుడూ డబ్బుని సంపాదించడం తెలుసు. దానిచుట్టూ తిరగడం తెలుసు. అదే ఆయనిష్టం. నువ్వు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌వి. నేనంత చదవలేదు. నేనేం చెయ్యను సమాజంలోకి వెళ్ళి ఎన్.జి.ఒ. లాగా చేసే అంత శక్తి లేదు. అలాగని టి.వి చూస్తూనో, తీర్థయాత్రలు చేస్తూ గడపలేను. 55 ఏళ్లకి ముసలిదాన్నయి పోయాననీ అనుకోలేను. అందుకే నా శక్తి మేరకు బాబుని పెంచాలనుకున్నా. నువ్వుబేబీ సిట్టింగ్‌కి మీ అత్తగార్ని తీసుకువెళ్తావు. పిలిచినా హార్ట్‌పేషెంట్‌ని వదిలి నేను రాలేను. రాముడి గుడిలో ప్రశాంతతని పోగొట్టి డబ్బు నింపుతున్నారు నాన్న. రాముడి గుడి దగ్గర ఆదరణ లేని ఈ రాముడ్ని తెచ్చి నా ఇంటినే రాముల వారి గుడి అనుకొన్నా....

"స్థిరంగా విన్పించే ఆమె గొంతుకి, మాట లకు గబుక్కునలేచి రవణయ్య మళ్లీ వస్తా!"నని వెళ్ళిపోయాడు.

## వసంతము

వన కన్నియల విలాసమో !
ఇది మయూరి నడకల ధిలాసమో !
చిగురులు తొడిగిన మార్దవమో !
ఇది విరిసే మొగ్గల విప్లవమో !

ఆశల పల్లకి విహారమో !
ఇది వలపుల తలపుల తరంగమో !
ప్రేమిక మానస విహంగమో !
ఇది మన్మథ బాణపు మృదంగమో !

మంచున తడిసిన మధువనమో !
ఇది పువ్వుల నవ్వుల పరిమళమో !
ప్రకృతి పురుషుల పరిణమయో !
కవి మదిలో కవితల పల్లవమో !

పచ్చని తరువుల వికాసము
కోకిల పాటల ప్రభాతము
మురిసన ప్రకృతి ప్రమోదము
వచ్చెను సుఖా వసంతము !!!

- కామ్మోజు శ్రీధర్